ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 06.07.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు నుంచి 4 రోజుల పాటు ఒడిశాలో పర్యటిస్తారు. భువనేశ్వర్లో ఉత్కళ మణి పండిట్ గోప బంధువు 96వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు.
2. బ్రిటన్ లో ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో సాంస్కృతిక , మీడియా, క్రీడల శాఖ మంత్రిగా భారత సంతతి ఎంపీ , లీసా నంది నియమితులయ్యారు.
3. ఈరోజు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.
4. తెలంగాణ- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కీలక సమావేశం ఈరోజు సాయంత్రం జరుగుతుంది.

**ODISHA-PRESIDENT :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుంచి 4 రోజుల పాటు తన స్వరాష్ట్రమైన ఒడిశాలో పర్యటిస్తారు. భువనేశ్వర్లో ఉత్కళ మణి పండిట్ గోప బంధువు 96వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. రేపు పూరీలో గుండిఛా రథయాత్రకు హాజరవుతారు. తన పర్యటన కాలంలో రాష్ట్రపతి.. ఉదయగిరి గుహలను సందర్శిస్తారు. బిభూతి కనుంగో కళాశాలలో, ఉత్కళ్ సాంస్కృతిక విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో ముచ్చటిస్తారు. **(NSD)**

**REV VP - KERALA :** ఉపరాష్ట్రపతి జగదీప్ ధ న్ కడ్ ఈరోజు నుంచి రెండు రోజులపాటు కేరళలో పర్యటించనున్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ , సైన్స్ అండ్ టెక్నాలజీ 12వ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని.. స్నాతకోత్సవ ఉపన్యాసం చేస్తారు. ఈ సందర్భంగా ఆయన అత్యంత ప్రతిభ

కనబరిచిన విద్యార్థులకు విశిష్ట ప్రతిభ పతకాలను అందజేస్తారు. కాగా, రేపు ఉపరాష్ట్రపతి కొల్లం, అష్టముడి బ్యాక్ వాటర్స్ ను సందర్శిస్తారు. **(NSD)**

**REV.MODI - UK PM :** బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత విజయం సాధించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నూతన ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ను అభినందించారు. అన్ని రంగాలలో భారతదేశం - UK సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి , పరస్పర వృద్ధి , సంపద పెంపొందించడానికి, సానుకూల నిర్మాణాత్మక సహకారం కోసం తాను ఎదురుచూస్తున్నానని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ వేదికగా తెలియజేశారు. అలాగే మాజీ ప్రధానమంత్రి రిషి సునాక్ ప్రశంసనీయమైన నాయకత్వానికి, భారతదేశం - UK బంధాన్ని పటిష్టం చేయడంలో ఆయన చేసిన కృషికి ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కీర్ స్టార్మర్ బ్రిటన్ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి , టోరీల 14 సంవత్సరాల అధిపత్యానికి ముగింపు పలికారు. **(NSD)**

**BRITISH INDIAN MINISTER :** బ్రిటన్ లో ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రిగా భారత సంతతి ఎంపీ లీసా నంది నియమితులయ్యారు. కొత్త ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఈ నియామకం చేశారు. కాగా లీసా నంది నైరుతి ఇంగ్లాండ్లోని వీగాన్ నుంచి భారీ మెజార్టీతో తిగిరి గెలిచారు. లూసీ ప్రైజర్ నుంచి సాంస్కృతిక శాఖ బాధ్యతలను లీసా నంది చేపడతారు. 44 ఏళ్ల లీసా నంది 2020 జనవరిలో జరిగిన లేబర్ పార్టీ అగ్రనాయకత్వ పోటీలో పాల్గొన్న ముగ్గురు అభ్యర్థుల్లో ఒకరు కాగా ఆమె కోల్ కత్తాకు చెందిన విద్యావేత్త దీపక్ నంది, బ్రిటన్ తల్లి ఆన్ లూస్ బెయర్ దంపతులకు కుమార్తె. లీసా నంది తండ్రి బ్రిటన్ లో వర్ణసంబంధ అంశాలపై రచించిన గ్రంథాలకు ప్రసిద్ధి చెందారు. నిన్న ప్రకటించిన యూనైటెడ్ కింగ్ డమ్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో హౌస్ ఆఫ్ కామన్స్ కు రికార్డ్ సంఖ్యలో 29 మంది భారత సంతతి సభ్యులు ఎన్నికయ్యారు. **(NSD)**

**HATHRAS STAMPEDE-ARRESTED :** ఉత్తరప్రదేశ్లో హత్రాస్ ఘటనకు బాధ్యుడైన దేవ్ ప్రకాష్ మధుకర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో అతన్ని ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు. అతని ఆచూకీ తెలిపినవారికి లక్ష రూపాయల నజరానా ఇస్తామని పోలీసులు ప్రకటించారు. ఈ దుర్ఘటనలో 121 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. **(NSD)**

**PM- HM SHYAMA PRASAD :** ఈరోజు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు డా క్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , హోంమంత్రి అమిత్ షా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ ముఖర్జీ తన బలమైన జాతీయవాద ఆలోచనలతో దేశం గర్వించేలా చేశారని ...సామాజిక మాధ్యమ వేదికగా నరేంద్రమోదీ తెలిపారు. మాతృభూమి కోసం ఆయన చేసిన త్యాగం, అంకితభావం దేశ ప్రజలకు ఎల్లవేళలా స్ఫూర్తినిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. కాగా హోం మంత్రి అమిత్ షా ఓ సందేశమిస్తూ.. దేశ సమైక్యత, సమగ్రతలపై చర్చ జరిగినప్పుడు, దేశ ప్రజలు డా క్టర్ ముఖర్జీని తప్పకుండా గుర్తు చేసుకుంటార ని, ఆయన జనసంఘ్ స్థాపనతో దేశానికి సైద్ధాంతిక పరమైన ప్రత్యామ్నాయాన్ని అందించార ని, దేశమే ప్రధానమనే మార్గాన్ని చూపారని కేంద్రహోంమంత్రి పేర్కొన్నారు. **(NSD)**

**MINISTERS MEETING :** తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కీలక సమావేశం ఈ రోజు సాయంత్రం జరుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ లో సమావేశం కానున్నారు. ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 లోని షెడ్యూలు - 9, షెడ్యూలు - 10 ల్లోని పలు అంశాలతో పాటు ఉభయ రాష్ట్రాల మధ్య గోదావరి , కృష్ణానది జలాల పంపకం వంటి ప్రధాన సమస్య లను ఈ సందర్భంగా చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల నుంచి సంబంధిత శాఖల మంత్రులు , అధికారులు కూడా పాల్గొంటున్న నేపథ్యంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కూడా లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా , ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉమ్మడి సమస్యల పరిష్కారానికి సమావేశం కావడం పట్ల సిపిఐ సీనియర్ నాయకడు కె. నారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఇదొక శుభపరిణామని ఆయన వాఖ్యానించారు. **(DESK)**

**MOBILE TARIFF :** దేశంలో ఇటీవల మొబైల్ సేవల ఛార్జీల పెంపునకు సంబంధించి తప్పుదారి పట్టించే సమాచారంపై కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ స్పందించింది. మూడు ప్రైవే ట్ రంగ సంస్థలతో పాటు , ఒక ప్రభుత్వ రంగ సంస్థతో.. ప్రస్తుత మొబైల్ సేవల మార్కెట్, డిమాండ్, సరఫరాకు అనుగుణంగా పనిచేస్తోందని ఆ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం , అధునాతన సాంకేతికతలో పెట్టుబడి వృద్ధిని సాధించడం, ఆర్థికపరమైన సాధ్యసాధ్యాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆ శాఖ పేర్కొంది. భారత టెలికాం క్రమబద్దీకరణ ప్రాధికార సంస్థ (TRAI) ద్వారా నోటిపై చేయబడిన ప్రభుత్వ

విధానాలు, నియంత్రణ కార్యాచరణ ఫలితంగా ,దేశంలో మొబైల్ సేవలు వినియోగదారులకు అతి తక్కువ ధరకే లభిస్తున్నాయని కూడా ఆ శాఖ తెలిపింది. **(NSD)**

**IRAN PRESIDENT ELECTION :** ఇరాన్ దేశ అధ్యక్ష ఎన్నికల రన్ ఆఫ్ లో సంస్కరణ కర్త, మాజీ ఆరోగ్య శాఖ మంత్రి మసూద్ పేజెస్ ఖియాన్, తన ప్రత్యర్థి సైత్ జలిలీపై విజయం సాధించారు. 30 మిలియన్ ఓట్లకు గాను మసూద్ 16 మిలియన్లకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిచారు. నిన్న ఉదయం ఇరాన్ అధ్యక్ష ఎన్నికల రన్ ఆఫ్ ఓటింగ్ ప్రారంభమైంది. అంతకుముందు జూన్ 28న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మసూద్ కు 42.6 శాతం ఓట్లు లభించగా, జలిలీకి 38.8 శాతం ఓట్లు లభించాయి. ఇద్దరులో ఎవరు కూడా 50 శాతం ఓట్లు సాధించకపోవడంతో నూతన అధ్యక్షుడు కావడానికి అవసరమైన రన్ ఆఫ్ నిర్వహించారు. **(NSD)**

**GOVT PENSION GRIEVANCES :** కుటుంబ ఫించన్ ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా మొదటి వారంలో వెయ్యికిపైగా కేసులను పరిష్కరించారు. కుటుంబ ఫించన్ సమస్యల పరిష్కారం కోసం ఫించన్ సంక్షేమ శాఖ .. ఈ నెల 1వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కేంద్రప్రభుత్వ కుటుంబ ఫించన్ దారుల జీవితం సరళతరం చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ శాఖ, రక్షణ ఆర్థిక శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, పాలుపంచుకున్నాయి. **(NSD)**

**DELHI - SHYAMA PRASAD :** ఈరోజు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యా మప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా , ఢిల్లీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ , పార్టీ నేతలు , ఎంపీలు బన్సూరి స్వరాజ్ , రామ్ వీర్ సింగ్ బిధూరి , ఇతర నేతలు... ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ బన్సూరి స్వరాజ్ మాట్లాడుతూ.... డాక్టర్ ముఖర్జీ ఏకీకృత భారతదేశం కల సాధన కోసం, దేశ సమగ్రత కోసం తన జీవితాన్ని త్యాగం చేశార ని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో BJP, ఆ కలను నెరవేర్చుకోవడం ఎంతో అదృష్టమని అన్నారు. ఒక దేశానికి "దో నిషాన్, దో విధాన్ , దో ప్రధాన్" ఉండకూడదనే సందేశాన్ని డా క్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ దేశానికి అందించారని, జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 ని రద్దు చేయడం ద్వారా 2019లో నరేంద్ర మోదీ ముఖర్జీ కోరికను తీర్చారని వీరేంద్ర సచ్ దేవ పేర్కొన్నారు. **(NSD)**

**AMARNATH YATRA SRINAGAR :** జమ్మూ కాశ్మీర్లో అమర్నాథ్ యాత్ర సజావుగా కొనసాగుతోంది. యాత్రలో భాగంగా నిన్న ఏడవ రోజు 21 వేల 686 మంది యాత్రికులు .. పవిత్రమైన అమర్నాథ్ గుహాలో సహజంగా ఏర్పడిన మంచు శివలింగ దర్శనం చేసుకున్నారు. దీంతో గత నెల 29న యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దేశం నలుమూలల నుంచి ఒక లక్షా 52 వేల 946 మంది భక్తులు అమర్నాథ్ మంచులింగాన్ని దర్శించుకున్నారు. **(NSD)**

**ODISHA-PRESIDENT :** President Droupadi Murmu will be on a four day visit to Odisha beginning today. The President will attend the 96th Death Anniversary of Utkalamani Pandit Gopabandhu Das at Bhubaneswar. Tomorrow, President Murmu will witness the Gundicha Jatra (Car Festival) of Lord Jagannath at Puri. During her visit, the President will visit Udayagiri Caves and interact with the students of Bibhuti Kanungo College of Art and Crafts and Utkal University of Culture.

**REV. VP-KERALA :** Vice-President Jagdeep Dhankhar will be on a two-day visit to Kerala from today. Mr. Dhankhar will deliver the convocation address as Chief Guest at the 12th Convocation of Indian Institute Space, Science and Technology this morning. He will also present the Institute’s Medal of Excellence to meritorious students. Tomorrow, Vice-president is scheduled to visit Kollam and Ashtamudi backwaters.

**REV.MODI - UK PM :** Prime Minister Narendra Modi has congratulated his UK counterpart Keir Starmer for his party's remarkable victory in general elections. In a social media post, Mr Modi said, he is looking forward to a positive and constructive collaboration to further strengthen India-UK Comprehensive Strategic Partnership in all areas, and fostering mutual growth and prosperity. PM Modi also thanked Mr Rishi Sunak for his admirable leadership and his contributions in deepening the India-UK ties. Keir Starmer has replaced Mr Sunak as Prime Minister, ending the Tories' 14-year grip on power. Labour Party has won 412 seats -in the new House of Commons. The Conservatives were reduced to a record low for them of 121 MPs. In his first speech as Prime Minister at Downing Street, Keir pledged to get the country's struggling healthcare system back on track, secure British borders, and attend to the need for schools and affordable homes. Meanwhile, Sir Keir has appointed his cabinet, making Angela Rayner the Deputy Prime Minister and Rachel Reeves the country's first female Chancellor of the Exchequer. Sir Keir's cabinet included a record 11 women in the team of 25. Yvette Cooper has been appointed Home Secretary, David Lammy named Foreign Secretary and John Healey appointed Defence Secretary. Other appointments include Shabana Mahmood as Justice Secretary, Wes Streeting as Health Secretary, Bridget Phillipson as Education Secretary, and Ed Miliband as Energy Secretary.

**BRITISH INDIAN MINISTER :** British Indian MP Lisa Nandy has been appointed UK secretary of state for culture, media and sport by new Prime Minister Keir Starmer. Lisa was re-elected with a thumping majority from Wigan in north-west England. She will now take over the culture ministry from Lucy Fraser. The 44-year-old Lisa Nandy was among the final three contestants in the Labour Party’s top leadership contest in January 2020. Lisa is the daughter of Calcutta-born academic Dipak Nandy and British mother Ann Luise Byers. Her father was well-known for his work in the field of race relations in Britain. A record number of around 29 Indian-origin members of Parliament have been elected to the House of Commons in the UK's general election as results were announced yesterday.

**HATHRAS STAMPEDE-ARRESTED :** Uttar Pradesh Police has arrested Dev Prakash Madhukar in connection with the tragic stampede in Hathras that resulted in 121 deaths. Dev Prakash Madhukar was named as the main accused in the FIR filed by the police. Earlier, a reward of 1 lakh rupees for information regarding his whereabouts was also announced. The arrest came a day after the police nabbed six people in connection with the stampede. They were all members of the satsang organising committee. The stampede took place on Tuesday during the satsang by self-styled godman and preacher Narayan Sakar Hari alias Bhole Baba.

**PM-HM SYAMA PRASAD :** Prime Minister Narendra Modi and Home Minister Amit Shah have paid tribute to Bhartiya Jana Sangh founder Dr Syama Prasad Mookerjee on his birth anniversary today. In a social media post, the Prime Minister said that Dr. Mukherjee made India proud with his strong nationalist thoughts. He added, his dedication and sacrifice for the motherland will always inspire the countrymen. Home Minister Amit Shah said that Dr. Mukherjee will definitely be remembered, whenever there is talk of fighting for the unity and integrity of the country. He added that Dr. Mukherjee provided ideological alternatives to the country with the establishment of Jan Sangh and will remain a guide on the path of nation first for a long time.

**MOBILE TARIFF :** The Ministry of Communications has responded to misleading claims regarding recent mobile services tariff increase in the country. The Ministry in its statement said that with three private sector companies and one public sector company, the current mobile services market operates through the market forces of demand and supply. It added that the government is focused on protecting the interests of subscribers, enabling orderly growth with investment in the latest technologies and ensuring financial viability. The Communications Ministry said, Government's policies and regulatory framework notified by Telecom Regulatory Authority of India (TRAI) has resulted in one of the lowest costs for subscribers of mobile services in India. TRAI is an independent regulator for telecommunication services and it regulates the rates of telecommunication services in the country.

**IRAN PRESIDENT ELECTION :** Masoud Pezeshkian, a reformist and former Health Minister of Iran won the 14th presidential election by beating his rival, Saeed Jalili. Masoud Pezeshkian got over 16 million votes of the total 30 million votes in the runoff. Voting for the Iran presidential runoff commenced on yesterday morning with two top contenders. Earlier, Iran went to polls on 28th of June, in which Pezeshkian garnered 42.6 per cent of the total votes, while Jalili got 38.8 per cent. Since, none of the candidates were able to cross the 50 per cent mark required to win the presidential race, a runoff was scheduled to elect the new President of Iran. Iran's 14th presidential election, which had initially been set for 2025, was rescheduled following the unexpected death of President Ebrahim Raisi in a helicopter crash on 19th May, this year.

**GOVT - PENSION GRIEVANCES :** More than one thousand cases have been redressed in first week of special campaign for redressal of family pension grievances. The Department of Pension and Pensioners Welfare had launched a month-long campaign for redressal of Family Pension Grievances on 1st of this month for bringing ease in the life of Central Government Family Pensioners. The top three performers are Department of Ex-Servicemen Welfare, Department of Defence Finance and Ministry of Railways. The campaign will continue till the end of this month.

**DELHI- SYAMA PRASAD :** Delhi BJP president Virendra Sachdeva, Party leaders and MPs Bansuri Swaraj and Ramvir Singh Bidhuri and other party leaders paid floral tribute to Bhartiya Jana Sangh

founder Dr Syama Prasad Mookerjee in New Delhi, on his birth anniversary today. On the occasion, MP Bansuri Swaraj said that Dr Mookerjee sacrificed his life for the integration of the country and dream of a unified India. She added, it is fortunate that BJP under the leadership of Prime Minister Narendra Modi has been able to fulfil his dream. Delhi BJP President Virendraa Sachdeva said that Dr Mookerjee gave a message to the country that one nation can not have 'Do Nishaan', 'Do Vidhaan', and 'Do Pradhan'. Mr. Sachdeva added, PM Modi has fulfilled his wish in 2019 by abrogating Article 370 in Jammu and Kashmir.

**AMARNATH YATRA – SRINAGAR :** In Jammu and Kashmir, the annual Amarnath Yatra is going on smoothly. On the seventh day of darshan yesterday, 21,686 pilgrims paid their obeisance to the naturally formed Ice Shivlingam of Lord Shiva at the holy cave of Shri Amarnath Ji. With this figure, a total of 1,52,946 pilgrims visited holy cave from different parts of country since the commencement of the Yatra on June 29 this year. The weather remained overcast with clouds in the entire Yatra area yesterday and in the evening it dizzled at holy cave and Yatra area. However, the pilgrimage plied smoothly throughout the day. Meanwhile, a fresh batch of 5,876 Shri Amaranth ji Yatris left the Bhagwati Nagar Base Camp in Jammu in the wee hours today towards Kashmir Valley in a cavalcade of 245 vehicles amid tight security arrangements.